
కె. యల్ కాంతారావు

ఆదివారమునాడు ఎక్కడలేని బద్ధకం వస్తుంది నాకు. సాయంత్రం నాలుగు గంటలయింది. అప్పుడే నిద్రలేచి ముఖం కడుక్కొని వచ్చాను. ఇంకా బద్ధకం పూర్తిగా వదల్లేదు. పడక కుర్చీలో పడుకొని వీధిలోకి చూస్తూ ఉండిపోయాను. పని కుర్రాడు కాఫీ తీసుకొనిరాలేదు. ఇంతలోకే రిక్షాబండివచ్చి వాకిటిముందు ఆగింది. ఎవరు వచ్చారా అని లేచి నుంచుని గుమ్మందాకా వచ్చాను. బండిలోంచి తిరుమలరావు దిగుతున్నాడు.

"ఏంరోయ్! ఎక్కడనుంచి రాక....ఎల్లరహా" అని పాడుతూ వాకిట్లోకి వెళ్ళాను. నా పద్యం సగంలోనే ఆగిపోయింది. ఎందుకంటే బండిలోంచి ఇంకో అమ్మాయి కూడ కిందకు దిగింది.

తిరుమలరావు నన్ను చూసి "ఏంరా, జ్ఞాపకం ఉన్నానా? ఇంట్లో ఉంటావో ఉండవో అనుకొంటూ వచ్చాం" అని, "మా ఆవిడ సరళ" అని ఆ అమ్మాయిని పరిచయం చేసాడు. సరళ నాకు నమస్కారం చేసింది. రిక్షాఅతను ట్రంకు బెడ్డింగు బండినుంచి దింపాడు.

"ఒరేయ్! లోపలకు రారా! రండి!" అని ఆహ్వానించి ఇద్దరిని ఇంట్లోకి తీసుకు వెళ్ళాను. గదిలో ట్రంకు బెడ్డింగు పెట్టించాను. తిరుమలరావు రిక్షాఅతనికి డబ్బులిచ్చి పంపించేసాడు.

వాళ్ళిద్దరు పెరట్లోకి వెళ్ళి, ముఖం, కాళ్ళు కడుక్కొని వచ్చాక ముగ్గురం హాల్లో కూర్చున్నాము.

తిరుమలరావు మొదలెట్టాడు, "అసలు నీవు ఈ వూళ్ళో హౌసు సర్జను చేస్తున్నావని, లాడ్జి వదిలేసి అమ్మతో వేరే ఇల్లు తీసుకొని ఉంటున్నావని నాకు స్టేషన్లో కనకారావు చెపుతే తెలిసింది. అడ్రసు కూడ వాడే ఇచ్చాడు.

"రేపువచ్చి నిన్ను కలుసుకుందామనుకొన్నాను. నాకు రేపు ఇక్కడ ఇంటర్వ్యూ ఉందిరా. సరళా వాళ్ళ పినతల్లిగారుంటే ఒకసారి చూస్తుందని తీసుకొని వచ్చాను. కాని తీరా వచ్చేసరికి వాళ్ళు వూళ్ళో లేరు. వారం దాకా రారట. మళ్ళా హోటలుకు ఎందుకని ఏకంగా ఇక్కడకు వచ్చేశాం" అని ఆపి, ఇల్లంతా పరకాయించిచూసి "అమ్మేదిరా" అన్నాడు.

"అమ్మ నిన్ననే కాకినాడ వెళ్ళింది. నాలుగయిదు రోజుల్లో వచ్చేస్తుంది" అన్నాను.

పని కుర్రాడు వచ్చాడు. కాఫీ, టిఫిన్లు పట్టుకు రమ్మని పురమాయించి మళ్ళా వచ్చి కూర్చున్నాను.

మావాడిని ఎగాదిగా పరకాయించి చూసి, "చాలా మారిపోయావురా!" అన్నాను.

"ఏం?" అన్నాడు.

"మొదటిది స్నేహితులకు ఉత్తరాలు రాయటం మానేశావు. కనీసం పెళ్ళికయినా ఆహ్వానాలు పంపలేదు. రెండు, సిగరెట్లు పూర్తిగా మానేసినట్టు కనిపిస్తోంది.— ఇదివరకు ఈ కాసేపట్లో కనీసం అరపెట్టె కాల్చేవాడివి......"

మా సంభాషణ చిరునవ్వుతో వింటున్న సరళ ఫక్కున నవ్వింది.

తిరుమలరావు తెచ్చిపెట్టుకున్న గంభీర స్వరంతో "సిగరెట్ల సంగతి దాన్ని అడుగు. హోం డిపార్టుమెంటువారి నిషేధంపై సిగరెట్లు మానివేయుటమైనది" అన్నాడు.

సరళ సిగ్గుపడి "చాల్లెండి! నిజమనుకోగలరు. డాక్టర్లు చెప్పారండి. సిగరెట్లు మానేయకపోతే ఆరోగ్యం పాడయిపోతుందని. అందుకని మానేశారు" అన్నది.

"ఇహ వివాహ విషయం కొన్ని కారణాంతరాల వల్ల వివాహం గుప్‌చుప్‌గా జరిగిపోయింది. మీ అందరికి ఆహ్వానాలు పంపటానికి వీలులేకపోయింది. దానిసంగతి తరువాత చెపుతాలే. ఇంకా నీవు హాస్పటల్లో ఎన్నాళ్ళు పని చెయ్యాలి!"

"ఈ సంవత్సరం చివరిదాకా."

"గవర్నమెంటు సర్వీసులోకి వెళతావా లేక ప్రయివేటు ప్రాక్టీసు పెట్టదల్చుకొన్నావా?"

"ఇంకా ఏమీ తేల్చుకోలేదురా. నాకు ప్రయివేటు ప్రాక్టీసు పెడదామని ఉంది. బాబాయికి నేను గవర్నమెంటు సర్వీసుచేస్తే బాగుండునని ఉంది. బాబాయి సంగతి తెలుసుగా ఆయన నాతో బాగా చనువుగా ఉన్నా, ఆయనకు ఎంత తోస్తే అంత. ఒకళ్ళు చెబితే వినడు!"

"అమ్మేమంటుందిరా?"

"అమ్మ ఏమీ అనదు. మీరూ మీరూ ఆలోచించుకోండి అంటుంది."

"మరి పెళ్ళెప్పుడు చేసుకొంటావురా. డాక్టరు బోర్డు కట్టాకా?"

"ఎప్పుడు చేసుకొంటే ఏమిలే. మిమ్మల్ని పిలుస్తాగా పెళ్ళికి తప్పక" అన్నాను.

ఈ మాట అనేసింతర్వాత నేనునొచ్చుకొన్నాను. సరళ ఈ మాటలు విని కొంచెం చిన్న పుచ్చుకొంది. తిరుమలరావు కూడ ఒక్క క్షణం మౌనం వహించాడు.

సంభాషణ తప్పించాను.

"కాలేజిలో ఉన్నప్పుడు కథలు రాసేవాడివి, నాటకాలువేసేవాడివి, ఉపన్యాసాలు దంచేవాడివి. ఒక్కమాటలో చెప్పాలంటే కాలేజిలో ఏ యాక్టివిటీ నీవు లేకుండా జరిగేదికాదు. ఇప్పుడు అవేమయినా చేస్తున్నావా?"

"అన్ని యాక్టివిటీలు కాలేజీతోనే పోయినయి. ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నాం" అన్నాడు కొంచెం బాధగా.

రేడియో దగ్గరగాపెట్టి వింటూ కూర్చున్నాము.

టిఫిను తీసుకొన్న తర్వాత తిరుమలరావు అన్నాడు "అలా బయటకు వెళ్ళొద్దాం. రారా"

సరేనని నేను తయారయ్యాను. వాడు ఆ గుడ్డలతోనే బయలుదేరాడు. సరళ వచ్చేటట్లు కనిపించలేదు.

"సరళ రాలేదులేరా, ప్రయాణపు బడలికగా ఉందట. మనిద్దరం వెళదాం" అన్నాడు.

నేను "పని కుర్రాడు కారియరుతో భోజనం తెస్తాడు. మీరు భోజనం చేసేయండి. మేము బయటతిని ఆలస్యంగా వస్తాము" అన్నాను.

సరళ "వద్దండి, ఆకలిగాలేదు. ఈ రాత్రికి ఏమీ తినదల్చుకోలేదు" అంది.

నేను "చూడండి మీరు మొహమాటం పడబోకండి. ఇది పరాయి ఇల్లేంకాదు. సమయానికి అమ్మ లేకపోయిందిగాని, ఉంటే మీ ఇద్దర్నీ చూసి చాల సంతోషపడేది. పోనీ అన్నము తినకపోతే పళ్ళయినా తీసుకోండి. పనికుర్రాడు ఇక్కడే ఉంటాడు. పళ్ళు అవి కొని ఇస్తాడు. ఏవి కావలిస్తే అవి తీసుకొస్తాడు" అని తిరుమలరావుతో కలసి బీచికి బయలుదేరాను.

* * *

ఇద్దరమూ బీచిలో కూర్చున్నాము. తిరుమలరావు తన కథంతా చెప్పుకొచ్చాడు. బి. యే. పూర్తయిన తర్వాత వీళ్ళనాన్న వీడికి సంబంధము చూసి పెళ్ళి చేస్తానని పట్టుబట్టి కూర్చున్నాడు. ఆయన కుదిర్చినపిల్ల మన వాడికి నచ్చలేదు. ఆ పిల్లను చేసుకొంటే కట్నం మటుకు బాగా వచ్చేది. వీడు చేసుకోనని గట్టిగా చెప్పేశాడు. తండ్రికి కోపం వచ్చింది. ఇక సవతితల్లి సరేసరి. వీడిని ఇంట్లోంచి బయటకు నడవమన్నారు. మన వాడు హీరోలాగా ఇల్లువదిలి వచ్చేశాడు.

ఉద్యోగాలు వెతుక్కోవటం మొదలెట్టాడు. మొదట ఒకటి రెండు సబ్బుల కంపెనీలకు రిప్రజెంటేటివుగా పనిచేసాడు. అవి ఎక్కువ రోజులు నిలవలేదు. కంపెనీలే ఎత్తేశారు. చివరకు మందుల కంపెనీలో చేరాడు. దాన్లోమటుకు రెండేళ్ళు దగ్గర దగ్గరా పని చేశాడు. ఈలోపల కొంత కుదుట పడ్డాడు.

సరళ వాళ్ళ కుటుంబము వీడున్న ఇంటికి పక్కఇంట్లో కాపురం ఉండేవారు. వాళ్ళదీ బతికి చెడ్డ సంసారం. పిల్లలు ఎక్కువ. సరళ పెద్ద పిల్ల. సరళా వాళ్ళ నాన్నకు వీడితో పరిచయం అయింది. రిటయిరయి పెన్షను డబ్బులతో కాలం వెళ్ళబుచ్చుతున్నా డాయన. మహా తిక్క మనిషి. ఏమయితేనేం సరళ వీడికి నచ్చింది. మెల్లిగా ముసలాయనకు చెప్పించాడు వాళ్ళచేత వీళ్ళచేత. ఆయన ఒకరోజు వీడిని పిలిచి "అబ్బాయ్ సరళను నీకు ఇవ్వటానికి నాకే అభ్యంతరంలేదు. కానీ నీకు కట్నం కానీ ఇవ్వను. పోనీ ఇవ్వలేనని అనుకో. ఎలా అయినాసరే. పెళ్ళికి ఈ మంత్రాలు, తంత్రాలు ఈ ఆర్భాటాలు వీటిమీద నమ్మకం లేదు నాకు. పైగా నాకు ఇంకో నలుగురు ఆడపిల్లలున్నారు. నీకు తెలిసిందేగా! ఉన్న డబ్బంతా పెట్టి ఈ పిల్ల పెళ్ళిచేస్తే మిగతా వాళ్ళగతేం గాను? మా రోజుల్లో ఈ ఫేమిలీ ప్లానింగులు లేవు. ఉంటే ముగ్గురితో ఆపరేషను చేయించుకొని ఉందును. సరే ఆ గొడవిప్పుడెందుకుగాని ఈ పెళ్ళికి ఎంతమంది తక్కువవస్తే నే నంత సంతోషిస్తాను" అంటూ లెక్చరిచ్చాడు. తరువాత వీడి పెళ్ళి గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోయింది. సరళను కాపరానికి తీసుకువచ్చాడు. కొద్ది రోజులు జీవితం మధురంగానే వెళ్ళిపోయింది.

మొదట వీడికి పిల్లనిద్దామనుకొన్నాయన కూతురికి పెళ్ళి చేయకుండా వీడు దారిలోకి రాకపోతాడా అని వూరుకొన్నాడు. వీడు సరళను

పెళ్ళి చేసుకొనేసరికి ఆయన మండిపడి వీళ్ళ కంపెనీ వాళ్ళకు పిటిషన్లు పెట్టించి లేనిపోనివి చెప్పించి వీడి ఉద్యోగం తీయించేసాడు తరువాత మళ్ళా కష్టాలు ప్రారంభించాయి ఎన్నో రకాల ఉద్యోగాలకు ప్రయత్నిస్తూనే ఉనాడు కాని ఏవీ దొరకలేదు ..

"ఒరేయ్ ఈ ఉద్యోగంమీద అన్ని ఆశలూ పెట్టుకొన్నాను ఇది కనక రాకపోతే మన పని ప్రమాదంలో పడిపోతుంది ముందర సరళ సంగతి చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది పైగా ఒట్టి మనిషి కూడా కాదు "

"నీకు దూరపాలోచన తక్కువరా మొదట్నించి అంతే తండ్రితో దెబ్బలాడట మెందుకు? మెల్లిగా నచ్చ చెప్పాలిసింది ఆ పిల్లను పెళ్ళి చేసుకోవటం ఇష్టంలేదు అవీ-టావని పోనీ సరళను పెళ్ళి చేసుకొనే ముందరయినా రాజీ ప్రయత్నాలు చేసావా?"

"అన్నీ అయినయి పెళ్ళి నిశ్చయమయే ముందర ఆయనకు ఉత్తరం రాశాను దానికాయన నీవు నా కొడుకువేకావు అంటూ తిరుగుటపాలో జవాబు రాశాడు ఆయన సంబంధం తెంచుకొన్నట్టుఉంటే మనం మటుకు ఏం చేస్తాంరా" అన్నాడు

"సర్లే జరిగిపోయిన వాటిని గురించి మథన పడితే ప్రయోజనం ఏముంది" అన్నాను

కొంచెంసేపు స్నేహితులను గురించి, కాలేజీ విషయాలను గురించి మాట్లాడుకొన్నాము తిరుమలరావు కొంచెంసేపు నవ్వుతూ మాట్లాడినా చాలాసేపు ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా ఉండిపోతున్నాడు వాడిని చూసి నాకు చాల జాలి వేసింది ఎన్ని కష్టాలు పడ్డాడోనని

ఎనిమిదిన్నరకు ఇంటివైపు బయలుదేరాం

మర్నాడు ఎనిమింటికల్లా హాస్పటలుకు వెళ్ళటానికి తయారయ్యాను

"మధ్యాహ్నం నేను రాను సాయంత్రం అయిదింటికల్లా వచ్చేస్తాను ఆలా వూళ్ళోకివెళ్ళి, తరవాత సినిమాకు వెళదాం అన్నట్టు నీ ఇంటర్వ్యూ ఎన్ని గంటలకు అయిపోతుంది?" అని అడిగాను

"బహుశః నాలుగు గంటలకు అయిపోతుంది ఉద్యోగం ఇచ్చేది ఇవ్వనిది కూడా వెంటనే చెప్పేస్తారు" అన్నాడు

"మనకి రాక ఎవరికి వస్తుందిరా! విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్" అని పని కుర్రాడిని పిలిచి మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టిఫిన్ అవీ వాళ్ళకు తెచ్చి పెట్టమని డబ్బు వాళ్ళు ఇచ్చినా తీసుకోవద్దని వాడికి పది రూపాయల నోటు ఇచ్చి హాస్పిటలుకు వెళ్ళిపోయాను

సాయంత్రం అయిదింటికల్లా మళ్ళా ఇంటికి వచ్చాను ఇంట్లో సందడిలేదు గదిలో తిరుమలరావు దిగాలుపడి కూర్చున్నాడు సరళ ఏదో మెల్లిగా మాట్లాడుతోంది నన్ను చూసి లేచి పక్కకు తప్పుకొంది

ఎదురుకుండా కుర్చీ లాక్కొని కూర్చున్నాను.

"ఏరా, ఇంటర్వ్యూ అయిందిరా?"

"ఆ"

# చిక్కుసమస్యలు

వాడి మొహం చూస్తూంటేనే తెలుస్తోంది ఏమయిందో

"ఎంతమంది వచ్చారు?"

"పదిహేనుమంది"

"ఎన్ని ఖాళీలు?"

"ఒక్కటి"

"అంటే వందకి ఏడుకంటే తక్కువ సావకాశా అన్నమాట ఒక్కొక్కరికి ఎవర్ని తీసుకొన్నారు?"

"చంద్రశేఖరరావని ఒకతన్ని"

"ఏం, ఫారిన్ డిగ్రీలున్నాయా అతనికి?"

తిరుమలరావు నీరసంగా నవ్వి వూరుకొన్నాడు

"సర్లేరా బయటకు వెళదాం పద సినిమా అది చూసి వచ్చి తీరికగా ఆలోచిద్దాం"

"నా బ్రతుకే సినిమాలాగాఉంటే వేరే సినిమాలు ఎందుకురా నేరాను నాకు చూడాలని లేదు" అన్నాడు వాడు బాధగా సరళ ముఖం చాల దిగులుగా పెట్టుకొని ఉంది

ఇంతలోకే బయట కారు ఆగిన చప్పుడయింది

ఒక డాక్టర్ : బోర్డు ఉన్న ఇంటిముందు కారుకింద పడ్డాడో పెద్ద మనిషి.

డ్రైవర్ : పరవాలేదు డాక్టర్ గారింటి ముందు పడ్డాడు రక్షించాడు అనుకున్నాడు. కాని కారు క్రింద పడ్డవాడు: అయ్యో కర్మకాలి ఆ డాక్టర్నే నేను, అన్నాడు.

తంగిరాల (తిరుపతి)

గోవిందం బాబాయి ఇంట్లోకి వచ్చిపడ్డాడు వస్తూనే గదిలోకి చొచ్చుకొచ్చి "ఏంరోయ్ కులాసా?" అని నన్ను పలకరించి తిరుమలరావు సరళ వైపు చూశాడు

"ఇతన్ని ఎరుగుదువుగా బాబాయ్! తిరుమలరావని నేను రెండో సంవత్సరం చదివేదాకా నా లాడ్జిలోనే ఉండి బి యే చదువుతుండేవాడు ఈమె ఇతని భార్య" అన్నాను

వాళ్ళిద్దరూ బాబాయికి నమస్కారం చేసారు

"ఎరక్కేం? సుబ్బారావు కొడుకువికదూ నువ్వు? మీ గొడవలన్నీ చెప్పాడులే కుటుంబయ్య ఈమధ్య" అన్నాడు బాబాయి

"కుటుంబయ్య ఎవరు బాబాయ్!" అని అడిగాను

తిరుమలరావు, "ఆయనేరా, ఆయన కూతుర్నే నాన్న నన్ను మొదట చేసుకోమంది" అన్నాడు మెల్లిగా

సరళ దాదాపు ఏడ్చేటంత బాధగా మొహం పెట్టింది

నాకు ఒళ్ళు మండుకొచ్చింది బాబాయికి అసలు అవతల వాళ్ళని చిన్నబుచ్చి మాట్లాడటం పుట్టుకతోనే అబ్బిన విద్య అందులో ఇవాళ తిరుమలరావు చాల దీనంగా ఉన్నాడు వాడిమీద విసుర్లు విసరటంకంటె వేరే అఘాయిత్యం లేదు

"ముందర నీవు గుడ్డలు మార్చుకోవయ్యా" అంటూ బాబాయిని హాల్లోకి ఈడ్చుకుపోయాను

బాబాయి నల్లకోటు వంకెకి తగిలించి అటు ఇటు తారట్లాడుతున్నాడు పిల్లిలాగా

నేను బాగా గొంతు తగ్గించి "బాబాయ్ ఒక పని చెయ్యి ముందర తిరుమలరావుకు 200 రూపాయిలు జీతమిచ్చి నీ దగ్గర సెక్రటరీగా వేసుకో తరువాత వాడిని నీ దగ్గర పెట్టుకొని నీవు పడక కుర్చీలో కూర్చుని తిరిగ్గా చుట్ట కటి వెలిగించి, "ఏమోయ్! నీకు మీ నాన్నకు పడటంలేదని కుటుంబయ్య చెప్పాడు ఏమిటసలు!" అని పరామర్శించు అంతేగాని ఇప్పుడు వాడి గొడవన్నీ కెలకకు వాడసలే ఉద్యోగంలేక సహం చచ్చిఉన్నాడు వాడినేమీ అనకు" అని కరుకుగా చెప్పాను

"పెద్దవాళ్ళను తిరస్కరిస్తే ఏమవుతుం దోయ్!" అన్నాడు బాబాయి వెటకారంగా

"సరే ఏమిటి నీ ప్రోగ్రాం బయటకు వెళదామా" అన్నాను

బాబాయి అటూ ఇటూ చూసి మెల్లిగా, "ఒరేయ్" అన్నాడు

"ఏమిటి బాబాయ్" అని అడిగాను

"జేబులో బోలెడు డబ్బుందిరా తీసి పెట్టెలో పెట్టి జాగ్రత్త చెయ్యి" అన్నాడు

"ఎంత తీసుకొచ్చావు?" అన్నాను

"ఇరవై ఎనిమిదివేల చిల్లర ఉందిరా" అన్నాడు

"బ్యాంకు డ్రాఫ్టు తీసకరలేక పోయావా? ఇంతంత డబ్బు జేబులో పెట్టుకు తిరగటం దేనికి? ఎవరైనా చూసి బుర్ర పగలకొట్టి లాక్కుపోతే యేం కావాలి ఇంతింత డబ్బు దేనికి?" అన్నాను

"రేపు లారీలు వేలం వేస్తారుట వీలుగా ఉంటే కొందామని" అన్నాడు

కోటు జేబులోంచి నోట్ల కట్టలు తీసి నాకు ఇచ్చాడు ఇంతలో తిరుమలరావు గదిలోంచి బయటకు వచ్చాడు నా చేతిలోని డబ్బు చూసి వాడి కళ్ళు మెరిసాయి

డబ్బంతా ట్రంకు పెట్టెలో పెట్టి తాళం వేశాను

"మొత్తానికి మా ప్రోగ్రామంతా పాడు చేసావు బాబాయ్" అన్నాను

బాబాయి కాళ్ళు చేతులు కడుక్కు రావటానికి పెరట్లోకి వెళ్ళాడు

"సరేరా ఏమింకా వెళ్ళివస్తాము" అన్నాడు తిరుమలరావు

వాడి మొహం చూస్తే వాడిని వెళ్ళనీయటం మంచిది కాదనిపించింది నాకు

"రెండు రోజులుండు ఎన్నాళ్ళో అయింది నిన్నుచూసి, అసలు నీతో ఏరిగా మాట్లాడినట్టే లేదు" అని బలవంతం పెట్టాను

అతి కష్టంమీద ఒక్కరోజు ఉండడానికి వాడు ఒప్పుకొన్నాడు.

బాబాయి మొహం తుడుచుకొంటూ లోపలకు వచ్చాడు.

ఆయన మళ్ళా కోటు తొడుక్కొని

"ఒరేయ్! నేను మా స్నేహితుడు విశ్వపతి ఇంటికి వెడతానురా రేపు తొమ్మిది గంటలకు వస్తాను" అని వెళ్ళిపోయాడు

అవాళంతా ఇక బయటకు వెళ్ళలేదు ఇంట్లోనే ఉండి పోయాను

## చిక్కు సమస్యలు

మర్నాడు హాస్పటలుకు సెలవు పెట్టాను పొద్దునే లేచి నాకు తెలిసిన ఇద్దరు సినిమాహాలు వాళ్ళ దగ్గరకు వెళ్ళి మాట్లాడి పదింటి కల్లా తిరిగి వచ్చాను 11 గంటలకు బాబాయి టాక్సీలో వచ్చాడు వస్తూనే హడావిడిగా "డబ్బిదిరా వేలం టైము అయిపోతోందని" తొందర పడ్డాడు.

పెట్టెలోంచి డబ్బు తీసి బాబాయికి ఇచ్చి "లెక్క పెట్టుకు చూడు సరిగా ఉందో లేదో" అన్నాను

ఆయన నవ్వి "ఏడిశావులే టైము లేదు" అని డబ్బు జేబులో పెట్టుకొని వెళ్ళిపోయాడు.

తిరుపతిరావుతో "ఇందాక ఇద్దరు స్నేహితుల దగ్గరకు వెళ్ళివచ్చాను ఒకళ్ల థియేటర్లో ఒసి


# వివిధ ప్రాంతాలకు వెళ్ళి ప్రజలను కలుసుకోండి

ప్రాక్, పశ్చిమ, ఉత్తర, దక్షిణ—ఏ ప్రాంతానికి వెళ్ళినా ఇండియాలో చూడదగిన వెన్నో ఉన్నాయి. శతాబ్దాల తరబడి గల చిహ్నాలు, అసాధారణమైన ప్రకృతి శోభ—విభిన్న సంస్కృతి, ఆచార వ్యవహారాలు, తుదకు విభిన్న వస్త్రాలంకరణలతో విలసిల్లే ప్రజలు—ఏ ప్రాంతానికి ఆ ప్రాంతమే విశిష్టతతో రాజిల్లుతున్నది. మీ విలాస యాత్రను విజ్ఞానయాత్ర చేసుకోండి.

*మీకు సహాయ సహకారాలు అవసరమైతే ఈ కింది కేంద్రాలలో మీకు సమీపంలోగల ఇండియా ప్రభుత్వం టూరిస్టు ఆఫీసుకు వెళ్ళండి.*

ఢిల్లీ • బొంబాయి • కలకత్తా • మద్రాసు • ఆగ్రా • జైపూర్
వారణాసి • ఔరంగాబాద్ • కొచ్చిన్



స్వంటు మేనేజరు ఉద్యోగం ఖాళీ ఉందిట. చేస్తావా ?'' అని అడిగాను

వాడు ''ఓ తప్పకుండా చేస్తానురా'' అన్నాడు పొంగిపోయి

''అయితే వెళ్ళి సాయంత్రం నాలుగు గంటలకు మేనేజరుకు కనపడు వివరాలు అన్నీ చెపుతాడు'' అన్నాను

అవాళంతా వూరి మీద పడి తిరిగి సాయంత్రం ఆరు గంటలకు ఇంటికి వచ్చాను బాబాయి హాల్లో కూర్చొని ఉన్నాడు సరళ గదిలో కూర్చుని మాగజీను చదువుకుంటోంది వాళ్ళిద్దరూ మాట్లాడుకో లేదని వాళ్ళని చూస్తూనే తెలుస్తుంది

''ఏం బాబాయ్ ఎప్పుడొచ్చావు ?'' అని అడిగాను

''ఇప్పుడే నా వాళ్ళా నేను వెంటనే వూరికెళ్ళిపోవాలి ఒక సంగతి అడుగుదామని వచ్చాను'' అన్నాడు

''అడిగెయ్యి, బాబాయ్'' అన్నాను

''నీవు డబ్బేమయినా తీసుకొన్నావా ?'' అన్నాడు మెల్లిగా

''ఏం తీసుకోలేదే ఎందుకు?'' అన్నాను

''రెండు వేల చిల్లర తక్కువయినట్లుంది'' అన్నాడు

''చూడు బాబాయ్, నీవు తొందర పడకు జాగ్రత్తగా లెక్క చూసుకో, ఎల్లా తక్కువవుతుంది ?'' అని అడిగాను

''పెట్టెకు తాళం తీసి నీవు లక్ష్యంగా అటూ ఇటూ పోలేదుగదా, నా అనుమానం పేమిటంటే'' అని గదివైపు చూశాడు

''ఛా ! ఛా ! తిరుమలరావు అల్లాంటి వాడు కాడు బాబాయ్ వాడిముట్టూ నోట్లు పరచినా అవి దూకి అవతలకు వెడతాడు గాని వాడిని చేతితో తాకను కూడ తాకడు నువ్వూరికే గొడవ పెట్టకు వాళ్ళు వింటే బాధపడతారు ఇంటికెళ్ళి సావకాశంగా లెక్క చూసుకొని ఉత్తరం రాయి'' అన్నాను.

ఆయన లేస్తూ ''ఏమిటో పెద్దతనం వచ్చింది మతిమరుపు కూడా వచ్చేస్తోంది'' అని వెళ్ళిపోయాడు

సరళ గది గుమ్మం దగ్గరకు వచ్చి ''ఏమిటండి తాతగారు డబ్బూ అంటున్నారు ఏం జరిగింది ?'' అని అడిగింది

''ఏం లేదు పెద్దతనం వచ్చింది డబ్బు బాధ్యత నీకు అప్పగించాలి అంటున్నాడు'' అన్నాను

ఇంతలోకే తిరుమలరావు హుషారుగా లోపలకు వచ్చాడు

''ఉద్యోగం వచ్చిందిరా'' అన్నాడు

''వెరీ గుడ్ !'' అన్నాను

''నెలకు రెండు వందలు జీతం ప్రస్తుతానికి ఇవాళ వంద రూపాయిలు అడ్వాన్సుగా ఇచ్చారు'' అన్నాడు

అవాళ వాళ్ళిద్దరూ పొందిన ఆనందం చూస్తే నా మనస్సెంతో తేలిక పడింది రెండో ఆట సినిమాకు నన్ను లాక్కు పోయారు

ఈ కథ ఇంతటితో అంతమవలేదు రెండు నెలల తర్వాత తిరుమలరావుకు మేనేజరు ఉద్యోగం

# చిక్కు — సమస్యలు

అయింది. వాళ్ళ మేనేజరు ఆ థియేటరులో రాజీనామా ఇచ్చి ఇంకో హాలులో చేరాడు

తిరుమలరావు సరళతో మా ఇంటి దగ్గరే ఇల్లు తీసుకుని కాపురం పెట్టాడు అమ్మవాళ్ళింటికి వెళ్ళి చూసి వస్తూ ఉంటుంది అమ్మే వాళ్ళకు పెద్ద దిక్కుగా ఉంటోంది ఈ మధ్య బాబాయి రెండు మూడు ఉత్తరాలు రాశాడు రెండు వేల చిల్లర లెక్క తేలలేదని అది మా వూళ్ళో పోయిందో, అక్కడే తక్కువయిందో ఆరాలు తీస్తున్నానని రాశాడు

''ఉద్యోగం ఎల్లా ఉందిరా'' అని అడిగాను తిరుమలరావుని

''చాల బాగుంది నాకు నచ్చింది'' అన్నాడు

వాళ్ళ థియేటరు యజమానులు రెండుమూడు సార్లు కనపడి ''మీ వాడు బాగా పనిచేస్తాడండి ఆయన వచ్చాక మా థియేటరు అభివృద్ధికి వస్తోంది'' అని తిరుమలరావులని పొగిడారు

ఒక రోజు బాబాయి దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది దాన్లో ఇలా ఉంది ''చిరంజీవి కు దీవించి వ్రాయునది రెండు వేల రూపాయిల చిల్లర తక్కువయితే లెక్క పొరపాటేమో నని కొన్నాను కాని లెక్కలు చూస్తే అది మీ ఇంటికి తెచ్చి నీకు దాచమని ఇచ్చిన డబ్బులోంచే తక్కువయిందని రూఢీ అయింది

నా తరవాత నా ఆస్తంతా నీకు ఇద్దామను కొన్నాను నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకొన్నాను తమ్ముడి కొడుకువైనా స్వంత కొడుకుకంటే ఎక్కువగా చూశాను అరుణ పెద్దవాడి వయస్సు తర్వాత వయస్సులో భేదమున్నా నిన్ను ఒక స్నేహితుడుగా చూశాను

కాని నిన్ను నమ్మినందుకు నీకు దాచమని ఇచ్చిన డబ్బులో రెండు వేల చిల్లర దొంగతనం చేశావు నీవు తేదని బుకాయించక్కరలేదు నాకంతా తెలుసు ఆ డబ్బు ఏం చేశావో సినిమా హాలు వాళ్ళకిచ్చి నెలకు రెండొందలు జీతమిచ్చి నీ స్నేహితుడికి ఉద్యోగం వచ్చేట్లు చేశావు నీవు ఎవరికి చెప్పవద్దన్నా ఈ విషయం నా ఒక్కడికి చెప్పారు కాని నా డబ్బు తిని ఎవరూ చెడపోయిన వాళ్ళు లేరు వాడికి వాళ్ళే ఇప్పుడు జీతమిస్తున్నావని ఇది వూరికే డిపాజిట్టు కింద ఉంచామని చెప్పారు

ఇవాళ దొంగతనం చేసిన వాడివి రేపు ఎన్ని అఘాయిత్యాలైనా చెయ్యగలవు కనుక నీకు నా ఆస్తిలో చిల్లిగవ్వ కూడ రాకుండా అంతా సరోజపేర రాశాను నీవు నాకెంతో ఒకటి నాకు అంతే నీవు నా తమ్ముడి కొడుకువయితే అది నా చెల్లెలు కూతురు అది బుద్ధిమంతురాలు

ఒక వేళ దాన్ని నీవు పెళ్ళి చేసుకొన్నా ఆస్తిమీద నీకు హక్కు ఉండదు''

ఉత్తరం చించి అవతల పారేశాను జీవితమే చిక్కుల సమస్యలాంటిది ఒక చిక్కు పోతే ఇంకో చిక్కు వస్తుంది

ఏమయితేనేం హౌసు సర్జన్ ట్రెయినింగు అయిన తర్వాత ఉద్యోగానికి ప్రయత్నం చెయ్యాలి

★

